జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :54 పేజీలు 8 వెల : 5 మంగళవారం 04 నవంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



## త్వరలో ఆదరణ-3 పథకం అమలు

వేయికోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడి

బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత వెల్లడి

2లో..

# పెట్టుబడులు తేవడం.. ఉపాధి కల్పించడం



**ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం ఇదే**
**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడుల వెల్లువ**
**ఎపిని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకునే పరిస్థితి రావాలి**
**ఎన్నికలప్పడే రాజకీయాలు మాట్లాడుకోవాలి**
**విశాఖ సిఐఐ సదస్సుపై నారా లోకేశ్**

అమరావతి: పెట్టబడులు తేవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్నలక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. విశాఖలో ఈ నెల సిఐఐ సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం కూడా ఎపికి పెట్టుబడులేనని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడ మే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణెళి తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు.

విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నా యని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని లోకేశ్ అన్నారు.



# లండన్ పర్యటనలో సీఎం చంద్రబాబు బిజీ

**పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు**

**ఎపిలో 20వేల కోట్ల పెట్టుబుడులకు హిందూజా గ్రూపు అంగీకారం**

అమరావతి:లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీగా గడిపారు. పలువురు పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీలు అయ్యారు. ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తల తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరుసగా సమావేశాలు నిర్వహించారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం భేటీ అయ్యారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతి, విశాఖపట్నంలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు సీఎం. 160 గిగావాట్లు గ్రీన్‌ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని వెల్లడించారు. అలాగే. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించారు ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశిరచుకున్న మన లక్ష్యాలను వెల్లడించారు ముఖ్యమంత్రి. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జార్ల్డ్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఇకపోతే యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ఎ÷-లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ఎ÷-లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది.

# వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం

**ఇష్టానుసారంగా అరెస్టులతో బెదరింపులు**
**ఆరగ్నైజింగ్ క్రైమ్‌కు పాల్పడుతున్న పెద్దలు**
**పాలన పక్కన పెట్టిచన చంద్రబాబు**
**జోగి రమేశ్ అరెస్ట్‌తో పరాకాష్టకు చేరింది**
**మండిపడ్డ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి**



అమరావతి:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి అర్థమే మారిపోయిందని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కక్షసాధింపు ధోరణిలో ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏ ప్రభుత్వాలు అయినా పనిచేస్తాయి.. మానిఫెస్టోలు అమలు చేయటంతో పాటు వ్యవస్థలకు అనుగుణంగా పనిచేయాలి.. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసింది.. ప్రభుత్వమే నేరస్వభావం కలిగి ప్రత్యర్థి పార్టీల నేతలను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు లేవు.. ప్రభుత్వం లోని పెద్దలే ఆర్గనైజ్డ్ క్రైమ్ కు పాల్పడుతున్నారు.. శాంతిభద్రతల పరిరక్షణ విషయం డొల్లగా మారిపోయింది.. చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృత రూపంలోకి వెళ్ళిపోయింది.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో వీరి వికృత చేష్టలు పీక్ స్టేజ్ కు వెళ్లాయి.. అసలు ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుందని చూపించిన వ్యక్తిపై కేసులు పెట్టారు అంటూ మండిపడ్డారు.. నకిలీ మద్యం తయారు చేసి అమ్మే బ్యాచ్ ని పట్టుకున్నారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర తర్వాత కూడా మా నేతలపై నెపాన్ని వేయటం శోచనీయం అన్నారు సజ్జల.. టీడీపీ నేత జయచంద్రారెడ్డి ప్రత్యక్ష ప్రమేయంపై సాక్ష్యాధారాలు ఉన్నాయి..



2లో..

## సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం దారుణం

డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్‌ఎల్‌బిసి పడావు

పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం

ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది.



2లో..



2లో..

## కోదండరామ్‌తో మంత్రుల భేటీ

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు

# మృత్యు ప్రయాణం

కాలేజీకి వెళ్లేందుకు విద్యార్థులు.. వ్యాపార పనులకోసం కొందరు.. ఆసుపత్రుల్లో చికిత్సల కోసం ఇంకొందరు.. సెలవులకు స్వగ్రామాలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మరికొందరు.. ఇలా.. బస్సెక్కిన వారి ఆశలను అతివేగంతో వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది.. అనంతరం ఆ వాహనం బస్సుపై వాలిపోవడంతో.. టన్నులకొద్దీ కంకర ప్రయాణికులను మృత్యువై కమ్మేసింది.. ఊపిరి పీల్చుకునే అవకాశమూ ఇవ్వకుండా సజీవ సమాధి చేసింది.. కంకరలో ఇరుక్కుపోయినవారు రక్షించండంటూ చేస్తున్న ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఒక మృతదేహాన్ని బయటకు తీయడానికి గంటన్నర సమయం పట్టడం ప్రమాద తీవ్రతకు నిదర్శనం. మొత్తంగా హైదరాబాద్-బీజాపూర్ రోడ్డులో మీర్జాగూడ వద్ద సోమవారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదం 19 మందిని బలితీసుకుంది.



2లో..



2లో..

## వారసత్వ రాజకీయాలు దేశానికి ముప్పు

సామర్థ్యం, నిబద్ధత దెబ్బతింటుంది

కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సంచలన వ్యాఖ్యలు



2లో..

## పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ
జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి
రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే
బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శలు

పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు. తమ వద్ద నిధులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోడీ విపరీత స్వభావం

బీహార్‌ను అవమానించారం టూ నేతలపై వ్యతిరేక ముద్ర
ప్రధాని మోడీ తీరుపై మండిపడ్డ ప్రియాంక గాంధీ

కేంద్రంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వశాఖ'ను ఏర్పాటు చేయాలంటూ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు.



2లో..

## భారత ఆడబిడ్డలు గెలిచి చూపారు

వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా
బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత
ఇరువురికి అభినందనలు తెలిపిన మోడీ

భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్‌ని సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయపూర్వకంగా అభినందిస్తున్నాన్నారు. విజయాన్ని చూసి గర్విస్తున్నానని..



2లో..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# కాలభైరవ స్వామి మరియు కాళికామాత కు విశేష పూజలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



కార్తీక మాసం రెండో సోమవారము ఉదయం ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు గ్రామంలో వెలసిన కాలభైరవ స్వామి, కాళికా మాత అమ్మవారు పునః ప్రతిష్టించిన రోజు సందర్భంగా ఉదయం నుండి భక్తులు చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ జరిగినది తీర్థ ప్రసాదాలు మరియు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ దేవాలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వెంకటసుబ్బయ్య దంపతులు, సురేష్ దంపతులు, పుల్లయ్య నాగరాజు భక్త మహా శీలు చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ ఎడిటర్- ఎస్.షర్ఫద్దీన్ అలి కి "ది బెస్ట్ రిపోర్టర్ అవార్డు-2025"ను ప్రధానం చేసిన జర్నలిస్టు సంఘాల నాయకులు.

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు కు చెందిన సబ్ ఎడిటర్-ఎస్.షర్ఫద్దీన్ అలి కి గత 22 సంవత్సరాలుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తూ, అందరికీ ఆదర్శవంతమైన మంచి వార్త కథనాలు రాస్తున్నందుకు "ది బెస్ట్ రిపోర్టర్ అవార్డు-2025" కు జర్నలిస్టు సంఘాల నాయకులు తుపాకుల.రమేష్,చంద్రశేఖర్, వీరేష్ లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు-చీఫ్ ఎడిటర్-తుపాకుల.రమేష్, ఎడిటర్-చంద్రశేఖర్, ఇన్చార్జి-వీరేష్, తదితర నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడు చెందిన సయ్యద్.షర్ఫద్దీన్ అలి గత 22 సంవత్సరాలుగా వివిధ పత్రికలలో, చానల్స్ లో మండల విలేఖరిగా చేరి, నియోజకవర్గ ఇన్చార్జ్, ఉమ్మడి కర్నూలు జిల్లా ఇన్చార్జిగా, ఇప్పుడు సబ్ ఎడిటర్ గా పనిచేయడం గర్వకారణం అన్నారు. స్థానిక, దేశ, విదేశాల వార్తలు, కవితలు, అన్యాయాలకు, మానవత్వానికి, మతసామరస్యానికి సంబంధించిన వార్తలు రాయడం ఆయన హాబీ అని అన్నారు. ఆయన వార్త కథనాల ద్వారా రాజకీయ నాయకులు, సమాజ సేవకులు, కవులు, కళాకారులు, సామాజికవేత్తలు, మేధావులు గల్లి నుండి రాష్ట్రస్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఈ విధంగా అందరికీ సంబంధించిన వివిధ రకాల వార్తలు రాసి అందరి ఆదరాభిమానాలు పొందడం జరిగిందన్నారు. ఈరోజు కర్నూలు పట్టణంలోని, సి. క్యాంపు సెంటర్లో ఉన్న టీజీ లక్ష్మీ వెంకటేష్ కమ్యూనిటీ హాల్లో జరిగిన రాష్ట్రస్థాయి విలేకరుల సమావేశంలో సబ్ ఎడిటర్-ఎస్.షర్ఫద్దీన్ అలి కి శాలువా కప్పి, సర్టిఫికెట్ చేతికి అందించి, ఉత్తమ జర్నలిస్టు అవార్డును ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు కే.నాగన్న, రాఘవేంద్ర, నారాయణస్వామి, జె.నాగరాజు, కే.అంకన్న, కుందు.లక్ష్మన్న,చంద్ర, రాముడు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాడగడ సన్ రైజ్ వ్యూ పాయింట్ వద్ద వాహనాల పార్కింగ్ స్థలం ప్రారంభించిన సియ్యారి దొన్నుదొర

**అరకులోయ ఉదయం న్యూస్**

మాడగడ సన్ రైజ్ వ్యూ పాయింటు వద్ద వాహనాల కోసం తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర సోమవారం ప్రారంభించారు. ఆదివాసి ఆటో డ్రైవర్ల ఉపాధి లక్ష్యంగా ఈ పార్కింగ్ స్థలాన్ని ప్రారంభించినట్లు దొన్ను దొరపేర్కొన్నారు. ముందుగా వ్యూ పాయింట్ వద్ద పార్కింగ్ స్థల ప్రారంభోత్సవానికి విచ్చేసిన దొన్ను దొర స్థానికులు, ఆటో డ్రైవర్లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పార్కింగ్ స్థలాన్ని ప్రారంభించి కార్యక్రమాన్ని ఉద్దేశించే దొన్ను దొర మాట్లాడారు. ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. విధానాలతో పర్యాటకులు ఆకర్షించేలా కొత్త పద్ధతులను అవలంబిస్తుందన్నారు. మాడగడ వ్యూ పాయింట్ వద్ద తమకు ఉపాధి లభించేలా చూడాలని ఆటో డ్రైవర్ల వినతి మేరకు ఇక్కడ పార్కింగ్ స్థలం ప్రారంభించడం జరిగిందని చెప్పారు. మాకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు దొన్ను దొర ధన్యవాదాలు తెలిపిన ఆటో డ్రైవర్లు తమ కష్టాలను తెలుసుకున్న ఏకైక నాయకుడు దొన్ను దొర మాత్రమేనని ఆటో డ్రైవర్లు ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. తమకు మూడు నెలలు మాత్రమే పనులు ఉంటాయని మిగిలిన సమయం అంతా ఖాళీగా ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అనేక మందికి తెలియజేసిన పట్టించుకోలేదని ఉన్నత డ్రైవర్ల పేర్కొన్నారు. చివరకు దొన్ను దొర తమ కష్టాలను అర్థం చేసుకొని తమ కోసం ఈ పార్కింగ్ స్థలాన్ని ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జీ శెట్టి చిరంజీవి, జన సేన సీనియర్ నాయకులు సమర్ది రఘునాథ్, ఎఎంసీ చైర్మన్ బోరిబోరి లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, యూనిట్ ఇంచార్జి నూకరత్నం, అరకువేలి మండల మహిళా అధ్యక్షులు, సీనియర్ నాయకులు భీమన్న, యువ నాయకులు కిల్లో శ్యామ్, వంతల వెంకట రావు, మండల మహిళా అధ్యక్షులు కొర్ర జ్యోతి, అరకు నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు సియ్యారి అజయ్ దొర, సీతారాం,సిద్దు, గొల్లోరి రాజు, మాడగడ పంచాయితీ యువనాయకుడు రామచందర్, పంచాయితీ యువకులు కాశీ, అరకు అసెంబ్లీ మీడియా కో ఆర్డినేటర్ బాలుదొర మాడగడ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.


# పగిడ్యాల మండలంలోని గీతకులాల మద్యం దుకాణానికి దరఖాస్తులు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి గారు ఇచ్చిన గెజిట్ మేరకు పదవ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు పగిడ్యాల మండలంలోని గీతకులాల మద్యం దుకాణానికి దరఖాస్తులు సమర్పించవచ్చు..గౌడ కులస్తులు మాత్రమే ధరఖాస్తు సమర్పించాలి.నంద్యాల జిల్లాకు చెందిన వారు మాత్రమే అర్హులు.సంబంధిత మండల తహశీల్దార్ వారి వద్ద కులదృవీకరణ పత్రము పొంది దరఖాస్తు సమర్పించాలి.ఒక్కో దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ ఫీజు రూ.2,00,000 ను డి.డి. రూపంలో కానీ, చాలనా రూపంలో కానీ సమర్పించవచ్చు.ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానములో దరఖాస్తు సమర్పించవచ్చు..2025-26 లైసెన్సు సంవత్సరము నకు రూ. 27,72,917 లైసెన్సు ఫీజు చెల్లించాలి. మరిన్ని వివరాలకునంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్: 8008828467, నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ఇన్స్పెక్టర్ఎస్.రామాంజనేయులు: 9440902576 నంబరుకు సంప్రదించవచ్చు..

# నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం వారి ఆర్థిక సహాయం

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్త ఆధ్వర్యంలో నంద్యాల పట్టణానికి చెందిన జయకుమార్ ఒక ఏజెన్సీ లో డెలివరీ బాయ్ గా విధులు నిర్వహిస్తున్నాడు, అతని కుమార్తె వివాహానికి సభ్యులు ఆర్థిక సహకారం అందించాలని శ్యామ్ సుందర్ గుప్త కోరగా స్పందించిన ఆర్యవైశ్య సోదర సోదరీమణుల సహకారంతో 15,000.00 రూపాయలు జయకుమార్ దంపతులకు అందచేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ విజయ శేఖర్,ఉపాధ్యక్షులు మల్లిపెద్ది నాగరాజు,బొగ్గరపు జనార్ధన్, కార్యదర్శి శివశంకర్, నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కురాకు శ్రీనివాస దత్తాత్రేయ పాల్గొన్నారు.

# పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి హెూమ్ స్టే విధానం

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ప్రతినిధి ఉదయం**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం మరియు పర్యాటకులకు బడ్జెట్-ఫ్రెండ్లీ వసతి సదుపాయాలు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకొని "హెూమ్ స్టే" మరియు "బెడ్ అండ్ బ్రేక్ఫాస్ట్" విధానాలను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. లిసోమవారం పిజిఆర్ఎస్ హాలులో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులు హెూటళ్లలో కాకుండా స్థానిక ప్రజలతో కలసి సొంత ఇంటి వాతావరణంలో వసతి పొందే అనుభూతిని పొందేలా చేయడం, అలాగే తక్కువ ఖర్చుతో పరిశుభ్రమైన, నాణ్యమైన వసతి సదుపాయాలు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. ఈ విధానం ద్వారా స్థానిక ప్రజలకు, ముఖ్యంగా గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాష్ట్రంలోని హెరిటేజ్, గ్రామీణ, గిరిజన, దేవాలయ మరియు నేచర్ టూరిజం రంగాల అభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. హెూమ్ స్టే లేదా బెడ్ అండ్ బ్రేక్ఫాస్ట్ వసతి ఏర్పాటు చేయదలచిన యజమానుల కోసం పర్యాటక శాఖ మార్గదర్శకాలు విడుదల చేసినట్లు కలెక్టర్ చెప్పారు. యజమానులు తమ ఇంటిలో కనీసం ఒక గది నుండి గరిష్టంగా ఆరు గదుల వరకు పర్యాటకులకు అద్దెకు ఇవ్వవచ్చని, అయితే యజమాని తప్పనిసరిగా ఆ ప్రాంగణంలోనే నివసిస్తూ ఉండాలని చెప్పారు. పర్యాటకులకు ఎయిర్ కండీషనింగ్, టీవీ, ఇంటర్నెట్, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షిత తాగునీరు వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందించాలన్నారు. హెూమ్ స్టే యజమానులు పర్యాటక శాఖలో లేదా నిధి టూరిజం డాట్ గవర్నమెంట్ డాట్ ఇన్ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని, రిజిస్టర్ అయిన వారికి పర్యాటక శాఖ తరపున రాయితీలు మరియు ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు. రిజిస్టర్ అయిన యజమానులకు విద్యుత్, వాటర్ ట్యాక్స్, ఇంటి పన్నులు మొదలైన వాటిపై సాధారణ వినియోగదారుల తరహాలో రాయితీలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల యజమానులు ఏ.పి. పర్యాటక శాఖ అధికారిక వెబ్సైట్లను హెచ్టిటిపి నిధి టూరిజం డాట్ గవర్నమెంట్ డాట్ ఇన్ ఏపీ టూరిజం డాట్ గవర్నమెంట్ డాట్ ఇన్ ట్రేడర్స్ లాగిన్ ను సందర్శించి లేదా జిల్లా పర్యాటక కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు ఫారమ్ పొందవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు గుర్తింపు మరియు చిరునామా రుజువులు, ఆస్తి యాజమాన్య పత్రాలు, స్థానిక అథారిటీ నుంచి ఎన్.ఓ.సి., ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం నంద్యాల జిల్లా పర్యాటక కార్యాలయాన్ని సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వం నిబంధనలును పాటించని హాలహర్వి ఎంఈఓ మరియు హెచ్ఎం ను సస్పెండ్ చేయాలి

**ఆదోని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఆర్ పి ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ప్రభుత్వం నియమ నిబంధనలను తుంగలో తొక్కిన హలహర్వి ఎంఈఓ ఈరన్న మరియు ఎంపీపీస్ హెచ్ఎం రామకృష్ణ రెడ్డి ని విచారణ జరిపి సస్పెండ్ చేయాలి అన్ని ఈరోజు ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ కు విద్యార్థి సంఘాల ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ మాట్లాడుతూ హాలహర్వి మండలంలో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఎంఈఓ తన విద్యాశాఖ అధికారుల ఆదేశాలు లేకుండా హలహర్వి మండల విద్యాధికారి వారి కార్యాలయం లో కార్యాలయ పనులు నిమిత్తం ( జీతాలు చేయటం, సర్వీస్ రిజిస్టర్లు నిర్వహణ ) ఉపాధ్యాయులను వారి వద్దనే అనగా కార్యాలయల్లోనే ( పాఠశాల లకు వెళ్లకుండా ) వున్నారని, అలాంటి పనులకు ఏ మాత్రం టీచర్లను వినియోగించుకోకూడదు అని గౌరవ పాఠశాల కమీషనర్ గారు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.అయినప్పటికీ హలహర్వి మండల విద్యాధికారి ఈరన్న సదరు ఉత్తర్వులు లెక్క చేయకుండా హలహర్వి ఎంపీపీ యస్ హెచ్ఎం రామకృష్ణారెడ్డి ని ఎంఈఓ నియమించుకొని ఆయానా పాఠశాలలో హాజరు వేసిన తరువాత ఎమ్ఆర్సి కార్యాలయ పనులకు వినియోగించుకుంటున్నారు. ఆ నెపం తో సదరు టీచర్ పాఠశాల లకు వెళ్లి హాజరు వేసుకొని పాఠశాలలకు దుమ్మా కొడుతున్నారు అంతేకాకుండా కీలకమైన పనులు, జీతాలు చేయడం సర్వీస్ రికార్డులు నిర్వహణ, పాఠశాల గ్రాంట్ బిల్లులు, ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు తదితర పనులు చేయడం జరుగుతుంది. అలాగే ఎమ్ఈఓ విధులకు వెళ్లకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు అని మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ ఇష్టానసారంగా ఫిజులు వసూలు చేస్తున్నా ఎమ్ ఈ ఒ పట్టించుకోకుండా గాలికి వదిలేశారని కావున ఇప్పటికి అయినా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఎంఈఓ మరియు హెచ్ఎం పై విచారణ జరిపి విధులు నుంచి తొలగించి శాఖ పరమైన చర్యలు తీసుకొని విద్యా వ్యవస్థ కు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్య శాఖ కమీషనర్ కి ఫిర్యాదు చేస్తాము వారు హెచ్చరించారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 102 ఫిర్యాదులు...



**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం (నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 102 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

# ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: పవన్ కళ్యాణ్



కార్తిక మాసం రద్దీకి తగిన విధంగా ఆలయాల వద్ద ఏర్పాట్లు అవసరం ప్రముఖ క్షేత్రాలు అన్నవరం, పాదగయ పిఠాపురం, పంచారామం, సామర్లకోటతోపాటు ఇతర ఆలయాల్లో ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం దేవాదాయ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలి: పవన్ కళ్యాణ్

# శివయ్య సేవలో నారా రోహిత్

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి నవంబర్ 3**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా చలనచిత్ర నటుడు నారా రోహిత్ కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. ముందుగా వీరికి దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవారి ని దర్శించుకుని గురు దక్షిణామూర్తి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మృత్యుంజయ లింగం వద్ద వేద పండితుల ఆశీర్వచనం. స్వామి అమ్మవార్ల చిత్రపటం తీర్థ ప్రసాదాలు ఆలయ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఓ బాపి రెడ్డి, కోలా ఆనంద్ అందజేశారు. వారి తో పాటు గుడ్లూరు మల్లికార్జున నాయుడు,ఉన్నారు

# పట్టణంలో కుక్కల పందుల భారీ నుంచి ప్రజలను కాపాడండి :cpm


**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



%ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో కుక్క లు, పందుల, ఆవుల నుంచి పట్టణ జరుగుతున్న ప్రమాదాలనుంచి ప్రజలను కాపాడాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు ఏ సురేంద్ర షేక్ ఇస్మాయిల్, వీరన్న లు అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని డాక్టర్ ఎ. ధనుంజయ మీటింగ్ హాల్ నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలోని అన్ని వీధుల్లో రోడ్ల వెంబడి నడిచే పాదాచారులను కుక్కలు దాడులు చేస్తున్నావుని వారంతా ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నా రన్నారు. ఇలా ప్రతి రోజు పట్టణంలో ఎక్కడో ఒక చోట ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం వల్ల ఆయా కాలనీల వాసులు భయాందోళన చెందుతున్నారని వాపోయారు. అలాగే వివిధ ప్రాంతాలకు చెందిన ఆయా కలనీలకు చెందిన వారి బంధువులు వారి ఇళ్లకు వెళ్లాలంటే జంకుతున్నారు. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో పిల్లలను పాఠశాలలకు పంపాలన్నా భయాందోళన చెందుతున్నారు. అందువల్ల అధికారులు స్పందించి ఆత్మకూరు పట్టణంలో వెలుగు చూస్తున్న కుక్కల బెడద నుంచి, పందుల దాడులను అరికట్టాలని, అలాగే కేజీ రోడ్డు వెంబడి తిరిగేటువంటి ఆవులను గోశాలలకు తరలించాలని కోరారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరపున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# కడప ఉక్కు సాధనే లక్ష్యంగా పోరాడుదాం.

**.అందరికీ విద్య, ఉపాధి లక్ష్యం పోరాడుదాం .**

**అమరుల త్యాగాల బాటలో ముందుకు సాగుదాం.లి**

**డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం లో**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని.**

బద్వేలు ఉదయం ప్రతినిధి




స్వాతంత్ర సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాతలు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అమరుల త్యాగాలబాటలో పయనిద్దామని కడప ఉక్కు సాధనే లక్ష్యంగా యువతకు ఉపాధి లక్ష్యంగా పోరాటాలు సాగిద్దామని డివైఎఫ్ఐ జిల్లా ముడియం చిన్ని తెలిపారు. డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం బద్వేల్ పట్టణంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరించడం జరిగింది . అదేవిధంగా నాలుగు రోడ్డు సర్కిల్ నందు డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ ఘనంగా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు ఎస్.కె మస్తాన్ షరీఫ్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని హాజరయ్యారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... 1980 నవంబర్ 1 2 3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామం నందు ఏర్పడింది అన్నారు.అందరికీ విద్యా అందరికీ ఉపాధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోరాడుతున్నది అన్నారు.నాటి నుండి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. అధికారంలోకి వస్తె ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేయకుండా చిన్నతరహా పరిశ్రమలు మూతపడే విధానాలు తెచ్చి ఉద్యోగాలు పోయే విధంగా చేసి నిరుద్యోగాన్ని పెంచుతున్నాడు అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ అంబానీ,అదనికి దేశాన్ని దేశ సంపదను దోచిపెడుతున్నాడు అన్నారు.విభజన హామీలు లో ప్రధానమైన కడప ఉక్కు ను కేంద్రం పూర్తిగా విస్మరించింది అన్నారు.కడప ఉక్కు వస్తె ప్రత్యక్షంగా,పరోక్షంగా వేల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు.తద్వారా రాయలసీమ లో వలసలు తగ్గుతాయని అన్నారు.కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రతి నిరుద్యోగికి ఏడాదికి 3000 భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు.రాబోవు రోజులలో విభజన

హామీల సాధన కోసం,కడప ఉక్కు సాధన కోసం,ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల కోసం ఎన్నికల హామీల అమలు కోసం డివైఎఫ్ఐ గా పోరాటాలు సాగిస్తామని ఈ పోరాటంలో నిరుద్యోగ యువత పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, బద్వేల్ రూరల్ అధ్యక్షులు ముదుమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు చాపలి సుధాకర్, గుర్రంపాటి రమణారెడ్డి, అబ్దుల్ అజీజ్, అబ్దుల్ నవాబ్,ఆదిత్య, కె.వి దీక్షిత్ రెడ్డి, కృష్ణ, మనీష్ రెడ్డి, రియాజ్, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

ఆత్మకూర్ ఉదయం న్యూస్ ప్రతినిధి



వేంపెంట గ్రామ నెత్తికొప్పుల.సురేష్(40) పార్థివ దేహానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ ఆయనకు సంతాపం తెలిపిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షులు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త నెత్తికొప్పుల సురేష్(40) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పూలమాల వేసి, నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని ఆయన కుటుంబానికి టేకూరి.రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఆయనకు సంతాపాన్ని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, బూత్ కన్వీనర్- బోనపల్లె వినయ్, సుబ్బారావు, రత్నాకర్, జీవన్న, సురేష్, స్వాములు, జనసేన సంపత్, స్వాములు, పటకారి సామెలు, శ్రీను, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## గువ్వలకుంట గ్రామంలో రీసర్వే ప్రక్రియను పర్యవేక్షించిన డిప్యూటీ డైరెక్టర్ టి శ్రీనివాసరెడ్డి

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఈ రోజు కొత్తపల్లి మండలంలో డిప్యూటీ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆఫీస్ విజయవాడ నుండి రిసర్వే ప్రాజెక్ట్ లో భాగముగా గువ్వలకుంట్ల గ్రామము నందు జరుగుచున్న రిసర్వే ప్రక్రియ ను పర్యవేక్షణ చేయడం అయినది. మరియు రైతులతో మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్ రవీంద్ర పాల్ గారు, రిసర్వే డిప్యూటీ తహశీల్దార్ పెద్దన్న, మండల సర్వేయర్ రాజశేఖర్ మరియు గ్రామ సర్వేయర్ మరియు గ్రామ రెవిన్యూ అధికారి పాల్గొనడం జరిగినది

# డ్రైనేజీ కాలువలు, సి.సి రోడ్లు ఏర్పాటు చేయాలి.

**గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారులపై ఏర్పడ్డ గుంతలకు మరమ్మతులు చేపట్టాలి.**

**దేవనకొండ ఎంపీడీవోకు విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం..**

ఉదయం న్యూస్: దేవనకొండ నవంబర్ 3




గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, సి.సి రోడ్లు ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు కె. భాస్కర్, ఎమ్. రామాంజనేయులు లు ఆరోపించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు, సీ.సీ రోడ్లు లేక మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తుందన్నారు. వర్షాకాలం వస్తే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందన్నారు. డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో వీధులన్నీ మురికి కూపాలుగా తయారై దోమల వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి డ్రైనేజీ కాలువలు, సీ.సీ రోడ్లు ఏర్పాటు చేయడంలో విఫలం చెందారన్నారు. అలాగే మండల కేంద్రం నుండి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారి వెంబడి ముళ్ళ కంపలు పెరిగి ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్డుకి ఇరువైపులా ఉన్న ముల్లకంపలు తొలగించాలని వారు కోరారు. అనేక గ్రామాల్లో మురుగునీరు ఎక్కడపడితే అక్కడ స్టోరేజ్ కావడంతో దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున దోమల నివారణకు ఫాగింగ్ చేసే సదుపాయం కూడా లేదన్నారు. మండల కేంద్రమైన దేవనకొండలో వర్షాలు పడిన సమయంలో మురుగునీరు కాలువలలో ప్రవహించకుండా ప్రధాన రహదారులపై ప్రవహించి ప్రజలకు, వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నా కూడా అధికారుల్లో ఏ మాత్రం చలనం లేకపోవడం చూస్తుంటే ప్రభుత్వ పాలనపై ఎంత మేరకు శ్రద్ధ ఉందనేది అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేజర్ గ్రామపంచాయతీ తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, సీ.సీ రోడ్ల ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు కల్పించాల్సిన కనీస వసతులను మెరుగుపరచాలని, లేనిపక్షంలో విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు వీరాంజి, నాగరాజు, రామంజి, సుబ్బయ్య, కోమేష్, కోదండ, మహబూబ్ బాషా, రంగస్వామి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రాంతాల్లో డ్రోన్లు ఎగర వేస్తే కఠిన చర్యలు తప్పవు

/అరకులోయ ఉదయం న్యూస్/



అరకు అనంతగిరి మండలంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సంబంధించి డ్రోన్స్ సర్వే నిలిపివేయబడింది అని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రకటన చేసి కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది మంత్రి ఆదేశాలు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ ఆదివాసి సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు పీసా కమిటీ నాయకులతో సమావేశ పరిచి సర్వే నిలిపివేయబడింది గ్రామసభ పిసా అనుమతులు లేనిదే ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్ళదు అని తెలియజేసి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ యజమాన్యానికి సర్వే నిలిపివేయబడింది అని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది

మా గ్రామాల్లో డ్రోన్లు ఎగురు తున్నాయి అని కలెక్టర్ ఎస్పీ ప్రజల ద్వారా తెలియడం జరిగింది ప్రస్తుతం మార్కెట్లు తక్కువ ధరకే డ్రోన్లు దొరకడం వలన కొంతమంది డ్రోన్స్ ను కొని సరదాకో లేదా కావాలనే ప్రజలను రెచ్చగొట్టలనే ఈ డ్రోన్లు లను ఆదివాసి ప్రాంతంలో ఎగురువేస్తున్నారు

ఈ విధంగా ఆదివాసి ప్రాంతంలో ప్రజలకు రెచ్చగొట్టే విధంగా ఎగురవేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దీనిపై అనంతగిరి అరకులోయ లో కొన్ని ప్రత్యేక బృందాలను ఏర్పాట్లు చేసి నిఘా ఉంచాము అని అరకు సీఐ హిమగిరి పత్రికల ద్వారా ప్రకటన విడుదల చేశారు

# మోడల్ పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్

**మోడల్ పాఠశాలలో ఉన్నటువంటి లెక్కల మాస్టర్ ను సస్పెండ్ చేయాలి**

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)




అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పత్తికొండ మండల సమితి ఆధ్వర్యంలోన స్థానికంగా ఉన్న మోడల్ పాఠశాల లో ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నాకు మండల కార్యదర్శి శివ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థినీలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతా ఉన్నారు ఇది ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రిన్సిపల్ సెలవు లో ఉంటూ ఇన్చార్జి కూడా ఇవ్వట్లేదని ఇది సిగ్గుచేటైన విషయమని ఆయన అన్నారు అదేవిధంగా మోడల్ పాఠశాలలో విద్యార్థులు త్రాగడానికి వాటర్ కూడా లేకపోవడం చాలా బాధాకరమైనటువంటి విషయమని విద్యార్థులు మధ్యాహ్న తినేటువంటి మధ్యాహ్న భోజనం ఏమాత్రం సరిగ్గా లేదని ఉపాధ్యాయులకు విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని సరిగ్గా పెట్టించాలని విద్యార్థులు అడిగిన కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థులని మీకు ఏం అవసరమని మేము పెట్టింది మీరు తినాలి అని విద్యార్థులను బెదిరించడం దారుణమైన విషయములు తక్షణమే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పౌష్టికంగా పెట్టాలని అదేవిధంగా విద్యార్థిని లు బాత్రూంలకు వెళ్లినా కూడా బాత్రూంలు క్లీన్ గా లేకపోవడం వలన విద్యార్థినీలు ఇబ్బందులు పడతా ఉన్నారని కనీసం డోర్లకు గడియలు కూడా లేకపోవడం బాధాకరమైనటువంటి విషయమని తక్షణమే బాత్రూమ్లకు డోర్లు గడియలు ఏర్పాటు చేసి బాత్రూంలు నీటిగా ఉండే విధంగా క్లీనింగ్ చేపించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా పాఠశాలలో ఉన్నటువంటి లెక్కలు బోధిస్తున్నటువంటి సోమనాథ్ సోమనాథ్ అనేటువంటి ఉపాధ్యాయుడు పాఠశాలకు సక్రమంగా రాకుండా ఒకటి రెండు రోజులు వచ్చి సెలవు దినాలను మిగతా రోజులని జీతాలు పెట్టుకుంటా ఉన్నాడని విద్యార్థులకు లెక్కలు బోధించమంటే ఏమాత్రం రాకుండా విద్యార్థులకు చదువు రాదు అని చెప్పడం సిగ్గుచేటు అయినటువంటి విషయమని నెలకి రెండు రోజులు మాత్రమే పాఠశాలకు వస్తే విద్యార్థులకు ఏ విధంగా పాఠాలు చెప్తారని ఆయన ప్రశ్నించారు అదేవిధంగా విద్యార్థులు కూడా ఆయన చెప్పేటువంటి లెక్కలు ఏమాత్రం అర్థమవుతాలేవని పాఠశాలకు రావడం లేదని దీంతో వారి చదువులు చాలా ఇబ్బందిగా సాగుతున్నాయని తక్షణమే ఈ లెక్కలు మాస్టర్ ను సస్పెండ్ చేసి కొత్త వారిని కేటాయించి మా చదువులు కాపాడాలని విద్యార్థులు అడుగుతున్నారు అని తక్షణమే జిల్లా డీఈవో గారు స్పందించి లెక్కలు మాస్టర్ ని సస్పెండ్ చేసి కొత్తవారిని రిక్రూమెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు పాఠశాలలో త్రాగటానికి నీరు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతా ఉన్నారని ఆర్ వో టి ప్లాంట్ ను తక్షణమే ఏర్పాటు చేసి విద్యార్థుల దాహార్తిని తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలో చాలామంది విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫామ్ లు కూడా ఇవ్వలేదని తక్షణమే యూనిఫాంలు విద్యార్థులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పెద్దయ్య ఉపేంద్ర చారి ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి, విక్రమ్, దస్తగిరి, బాబు, విజయ్, ఉదయ్, ఎస్.విజయ్, ఖాదర్ భాష, చరణ్ ,దివాకర్, తదితరులు పాల్గొన్నారు

## బద్వేల్‌లో కార్తీక మాస వేడుకలు

బద్వేలు ఉదయం ప్రతినిధి





శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక మాస వేడుకలలో సందర్భంగా ఉదయం 6 గంటలకు అనంతగిరి క్షేత్ర ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ స్వామికి రుద్రాభిషేకము విశేష పూజలు నిర్వహించబడినవి. అదేవిధంగా శ్రీ ఓంకార క్షేత్రము గిరి మీద పార్వతీ పరమేశ్వరుల రూపాలను, శివలింగము నందీశ్వరుల రూపాలకు విశేషమైన పూజలు నిర్వహించడం జరిగినది. నెల్లూరు రోడ్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి బైక్ ర్యాలీ దాదాపు200 పైగా బైకులతో హిందూ బంధువుల సమ్మేళన ర్యాలీ నాలుగు రోడ్ల కూడలి వరకు అనంతరం కడప రోడ్డు ద్వారా ఎన్జీవో కాలనీ నుండి ఓంకార క్షేత్రం వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగినది. అనంతగిరి క్షేత్ర ఆలయాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి శ్రీ కరి నృత్యాలయం కళ్యాణి బృందం చే భరతనాట్యం కూచిపూడి నాట్య ప్రదర్శనలు ముఖ్యంగా శివ కళ్యాణం ఘట్టం ప్రదర్శన భక్తులను అలరించాయి. అనంతరము స్వామి తురి యానంద సరస్వతి గారు చిన్మయా మిషన్ అధ్యక్షులు లలిత పంచాయతన దేవాలయం కడప వారు ఆధ్యాత్మిక ప్రవచనం ఇవ్వడం జరిగినది


ఇందులో భాగంగా స్వామి వారు కార్తీక జ్యోతి ప్రాముఖ్యత సనాతన ధర్మం మానవ జీవన విధానం గురించి చాలా చక్కగా వివరించడం జరిగినది.

తదనంతరము హిందూ బంధువుల కార్తీక వనభోజన కార్యక్రమము నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు, శ్రీ బద్దెన కళా పీఠం సభ్యులు, బద్వేల్ పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల సంఘాల సభ్యులు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు, పట్టణంలోని ప్రముఖులందరూ పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా బద్వేలు పట్టణము మరియు పరిసర ప్రాంతాల్లోని హిందూ బంధువులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధికమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇవీ చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించండి

నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్




నంద్యాల పట్టణంలో ఇవీ చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్షించారులిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇవీ చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా ఇవీ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఈ ప్రాజెక్టు అమలు కానుందని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద 100 శాతం సబ్సిడీతో చార్జింగ్ స్టేషన్లు నెలకొల్పే అవకాశం ఉందని పేర్కొన్నారు. నంద్యాల పట్టణ పరిధిలో, జాతీయ రహదారుల వెంట, పబ్లిక్ ఉపయోగానికి అనువైన ప్రదేశాలలో 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేయగల స్టేషన్ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలన్నారు. నెట్‌క్యాప్ సంస్థ ఈ ప్రాజెక్టును నిర్వహించబోతోందని, అవసరమైన వెరిఫికేషన్, అనుమతుల ప్రక్రియ పూర్తైన తర్వాత ఒక్కో చార్జింగ్ స్టేషన్‌ను సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో 30%ఇ%40 మరియు 50%ఇ%60 పరిమాణాల స్థలాలను ప్రభుత్వ కార్యాలయల పరిధిలో గుర్తించి, వారం రోజుల్లో నివేదిక సమర్పించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవి చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని, కాలుష్యం తగ్గుతుందని, ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నెట్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి డి. వీరేంద్ర బాబు ఇవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాలను వివరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయం: సీఎం రేవంత్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయం సీఎం రేవంత్ అన్నారు.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సునాయాసమేనని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అయినా సరే ఏమాత్రం అలసత్వం చూపవద్దని మంత్రులకు సీఎం సూచించారు. ఈ మేరకు సీఎం రేవంత్ తన నివాసంలో మంత్రులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు, పెయిడ్ సర్వేలను ప్రజల్లోకి తీసుకెళుతోందని, వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని దిశానిర్దేశం చేశారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలని. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఓటరు దృష్టికీ తీసుకెళ్లాలని చెప్పారు.

## జిల్లాలో అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత నిర్మాణానికి

**ప్రతిపాదనలు సిద్ధం చేయాలని: జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు.**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ. జిల్లాలో కురిసిన అధిక వర్షానికి దెబ్బతిన్న పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి లో లెవెల్ వంతెనలు, కల్వర్టులు, రోడ్ల శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అదేవిధంగా అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపాలిటీలో వివిధ నిర్మాణాల మరమ్మత్తుల కొరకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని అన్నారు.
ధాన్యం కోసిన వెంటనే నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్ణీత తేమశాతం వచ్చేవరకు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుతున్నారని కానీ అకాల వర్షాలు సంభవించినప్పుడు ఆ ధాన్యం తడిసిపోవడం జరుగుతుంది. కాబట్టి రైతులు ధాన్యం కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రాకుండా నిర్ణీత తేమశాతం వచ్చేవరకు
ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా
వ్యవసాయ మరియు ఇతర అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



చేవెళ్ల బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతితెలంగాణ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో 20 మంది మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంతమంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం చాలా బాధాకరం అని తెలిపారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్, కేటీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ రెవెన్యూ, అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 369 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.
పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇళ్ల వివరాలు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

## రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం!

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్, లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు.
కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి ,జోగులాంబ గద్వాల మరియు మహబూబ్నగర్ జిల్లా.

**ఉదయం న్యూస్ వనపర్తి.**




చైల్డ్ మ్యారేజెస్ నిరోధానికి దెవ్ ఉథాని ఏకాదశి సందర్భంగా హెచ్చరిక జారీ చేసిన రూరల్ డెవలప్మెంట్ సొసైటీవివాహ కాలం ప్రారంభమయ్యే దెవ్ ఉథాని ఏకాదశి సందర్భంగా చిన్నపిల్లల పెళ్లిళ్లు జరగనీయకుండా ఉండేందుకు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా పాలన మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలను గట్టి పర్యవేక్షణ చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. అతిప్రముఖంగా ఎలాంటి చిన్నపిల్లల పెళ్లిళ్లు జరిగితే కానీ, కనీసం గుర్తించబడకపోతే కానీ, గమనించబడకపోతే కానీ అస్సలు జరగకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యలు చేపట్టాలని సంస్థ తన లేఖలో పేర్కొంది. చిన్నపిల్లల పెళ్లి గురించి ఎవరైనా సమాచారం అందిస్తే వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ (112), చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు తెలిపింది.జీబర్ =అస్త్రప్ఠ్రం టశీతీ జప్త్రఅశ్రీఁతీవఅ% భాగస్వామిగా ఉన్న రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి, జోగులాంబ గద్వాల మరియు మహబూబ్నగర్ జిల్లా లో 2030 నాటికి చిన్నపిల్లల పెళ్లిలను అంతమైన లక్ష్యంతో దేశవ్యాప్తంగా క్యాంపెయిన్ '%జప్త్రఅశ్రీఁ ఖీతీతీఱప్రవ ఖీవవ ×అఁఱ%'లో పని చేస్తోంది. %జీబర్ =అస్త్రప్ఠ్రం టశీతీ జప్త్రఅశ్రీఁతీవఅ% దేశంలో పిల్లల హక్కులు, రక్షణ కోసం పనిచేసే అగ్రగణ్య నెట్‌వర్క్. గత కొన్ని సంవత్సరాలుగా ఈ నెట్‌వర్క్ '»%Protection, Prevention, Prosecution%□' అనే 3%ూ% విధానాన్ని అమలు చేసి 2030 నాటికి చిన్నపిల్లల పెళ్లిలను అరికట్టడానికి కృషి చేస్తోంది.వివాహ కాలం నవంబర్ 1న ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ సంస్థ జిల్లా పాలనను, అంగన్‌వాడీ వర్కర్లు, సర్పంచ్‌లు, %ూూనాూ% వర్కర్లు, పోలీసు సిబ్బంది అందరినీ అప్రమత్తంగా ఉండాలని లేఖలో కోరింది. విద్యా సంస్థలు, గ్రామాల్లో తెలియజేసే అవలోకన కార్యక్రమాన్ని ఈ రోజు నుంచే ముమ్మరంగా నిర్వహిస్తోంది. మతాధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది."గౌరవనీయ సుప్రీం కోర్టు 2024లో ఇచ్చిన చట్టప్రకారం జిల్లాలు చిన్నపిల్లల పెళ్లిలను అరికట్టడంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టంగా పేర్కొంది. కావున అధికారులు ఈ తీర్పును నిర్బంధంగా అమలు చేయాలని కోరుతున్నాం. మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 'బాల వివాహ్ ముక్త్ భారత్' క్యాంపెయిన్ ప్రారంభించింది. ఇదే సమయంలో మేము అందరి కలసి చిన్నపిల్లల పెళ్లిలను అంతమొందించాలని నిశ్చయంగా కృషి చేస్తున్నాం. ఈ పండుగ కాలంలో చాలా కుటుంబాలు చిన్నపిల్లల పెళ్లిలు చేసేందుకు ప్రయత్నించే అవకాశం ఉంది కాబట్టి, ఒక్క చిన్నపిల్ల పెళ్లి కూడా జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది," అని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ తామస్ అన్నారు.సర్పంచ్‌లకు %ఖజూషిఎఅఅస్త్ర షవఁఁఅఅస్త్రం% ను పర్యవేక్షించాలని, అంగన్‌వాడీ వర్కర్లు తమ పరిధిలో వివాహ ఏర్పాట్ల జాబితా సిద్ధం చేయాలని, పాఠశాలల్లో డ్రాపౌట్‌లను గమనించాలని జిల్లా పాలనను కోరింది. %ఝుఙ్త్ర శ్రీముఁవతీం, ఖ్ఙవతీవతీం,¯వత్ ఁవషితీఖ్శీతీం% వంటి సేవాపరులను చిన్నపిల్లల పెళ్లిలో పాలుపంచుకోకుండా ఉండాలని విజ్ఞప్తి చేసింది.ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ (%ూజపీూ%), 2006 ప్రకారం, చిన్నపిల్లల వివాహం నిర్వహించే లేదా సహకరించే, ప్రోత్సహించే, నిర్లక్ష్యంగా వ్యవహరించే వ్యక్తులకు రెండేళ్ల వరకు కఠిన శిక్ష లేదా 1 లక్ష రూపాయిల వరకు జరిమానా విధించబడుతుంది. ఎవరు వివాహాన్ని తాత్కాలికంగా నిర్వహిస్తే, ప్రోత్సహిస్తే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై ఈ చట్టం అమలు అవుతుంది. Child Marriage Free India%□ ప్రచారం భాగంగా, ఈ సంస్థ పాఠశాలలు, సంఘాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను చేపడుతోందిబీ మతాధికారులతో కలసి పని చేస్తోందిబీ నేరస్థులను పూర్తిగా శిక్షించేందుకు పోలీస్ శాఖతో కలిసి పని చేస్తుంది ఉంది.

## కర్నూలు బస్సు ఘటన మరవక ముందే?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





బయటికి వెళ్లినవారు ఇంటికి క్షేమంగా తిరిగి వస్తారని గ్యారెంటీ లేని జీవితాలు. ఎన్నో ఆశలు ఎన్నో ఆలోచనలతో తమ యొక్క ప్రయాణాన్ని మొదలుపెట్టి ఇలా రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం చాలా విషాదకరం.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.అసలే ఉరుకు, పరుగెత్తే జీవన విధానానికి అలవాటు పడ్డ మనిషి జీవితంలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువైన పరిస్థితి అని, ఒక లారీ డ్రైవర్ ఒక బస్సు డ్రైవరు ఇద్దరిలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించినా కూడా బస్సులో ప్రయాణిస్తున్న ప్రజలందరి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది. కాబట్టి ప్రభుత్వాలు వెంటనే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాటికి తగిన విచారణ జరిపి, రోడ్డు ప్రమాదాలను అరికట్టే విధంగా కఠిన చర్యలు, తీసుకోవాల్సిందిగా, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ప్రభుత్వాన్ని కోరారు. ఈ యొక్క ఘటనలో గాయాల పాలైన వారికి నాణ్యమైన చికిత్స అందించాలని అలాగే మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా 20 లక్షలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు కోరారు. నా యొక్క సంతాపాన్ని ప్రకటించిన.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు.

## ఆర్పీలకు 5నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన




**బద్వేలు ఉదయం ప్రతినిధి**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పనిచేసే రిసోర్స్ పర్సన్ (ఆర్పి) పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ఆందోళన నిర్వహించి కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసి.బాదుల్లా అర్పి యూనియన్ నాయకురాళు ్ర విజయలక్ష్మి కళావతి విజయ క్రాంతి చంద్రకళ లు మాట్లాడుతూ ఇటీవల రెండు నెలలు సంబంధించి వేతనాలు ఆర్పిల ప్రత్యేకత అకౌంట్ల యందు కాకుండా ఎస్ ల్ ఎఫ్ ఖాతాలో 2000 3000 1500 4000 5000 మాత్రమే పడ్డాయి అన్నారు.మెప్మాలో 16 ఏళ్లుగా పనిచేస్తున్న కనీస వేతనాలకు నోచుకోకుండా ఆర్పిలతో పని చేయించుకుంటున్నారని ఇటీవల వేతనాలు సంబంధించి ప్రభుత్వ ఆన్లైన్ లోనా లేక మహిళాకాశం యాప్ లోనా అనేది అర్థం కావడం లేదన్నారు.ఆర్పిలకు వేతనం 8000/- రూపాయలు చెల్లిస్తామని అధికారుల మాటలు తప్ప ఆచరణలో ఎక్కడ అమలుకు నోచుకోవడం లేదని ప్రభుత్వం లేనిపోని నిబంధనలు పెట్టడంతో చాలా మందికి రూ.ఐదు వేలకు మించి వేతనం రావడం లేదని కనీస వేతనం 18000/- రూ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కార్యక్రమాల మొదలుకొని
ముఖ్యమంత్రి నిర్వహించే సభలకు, కార్యక్రమాలకు మహిళలను తరలించేందుకు ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొంటున్న ఆర్పీల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని మరి కొంతమంది అధికారులు ఆర్పీలను ఇబ్బందులకు గురిచేస్తు లాగిన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వేతనాలు వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, అర్పీలందరికీ గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలో యూనియన్ నాయకురాలు గాయత్రి వెంకటసుబ్బమ్మ సుజాత ఇందిర చాందిని వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళే బస్సు ప్రమాద మృతులకు ప్రభుత్వం నుండి 5 లక్షలు

**చేవెళ్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



చేవెళ్ళే బస్సు ప్రమాద బాధితులనుపట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ లో పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్. వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాద దుర్ఘటనలో చనిపోయిన మృతదేహాలకు చేవెళ్ళే ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహణ పై అధికారులతో మాట్లాడారు.ఎప్పటికప్పుడు ఆర్టీసీ , పోలీస్, వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ సమన్వయం చేశారు.ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పరిశీలించారు.

# వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కరీంనగర్: తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళు అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా

పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు



నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరపున

రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. కల్వల మత్తడి రిపేర్ కోసం ముఖ్యమంత్రితో ఎంపీ మాట్లాడాలన్నారు. అటు ఈ ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని.. వారికి ఇదే జీవనాధారమని చెప్పారు. వెంటనే మత్తడి బాగు చేయించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## దూదేకుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగం సాధించిన అభ్యర్థికి ఘన సన్మానం

### హర్షించిన ఎమ్మిగనూరు దూదేకుల సంఘం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో ఏపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డిఎస్సి -2025 లో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్ జి టి) గా ఉద్యోగం సాధించిన అభ్యర్థి దూదేకుల సికిందర్ ను దూదేకుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రుక్మాన్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఖాజా, ఆదోని డివిజన్ హెడ్ కానిస్టేబుల్ జానీ, ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు వహాబ్, అభ్యర్థి తల్లిదండ్రులు మన్సూర్, రజియ లు కలిసి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం కష్టపడి చదువుకొని లక్ష్యం పెట్టుకొంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. అలాగే జిల్లాలో ఉద్యోగం సాధించిన 42 మంది దూదేకులస్థులను ఈ సందర్భంగా హర్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.కే కోచింగ్ డైరెక్టర్ ఆశాలుక్మాన్, ఏఆర్ స్పోర్ట్స్ అధినేత హుమెరా-ముంతాజ్, అభ్యర్థి కుటుంబసభ్యులు ఖాసింబీ, సాగర్, మహమ్మద్, ఆసియ, షఫీ, నూర్జహాన్, జాకీర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉలిందకొండ ప్రభుత్వ భూములు కాపాడాలి.

**గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ డా.అట్టాడ సిరి కి పిర్యాదు. రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్**

**కర్నూలు:-కల్లూరు**



మండల పరిధిలోని ఉలిందకొండ గ్రామ ప్రభుత్వ భూములు చుక్కల భూములు మరియు ఇనాం భూములను కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం సునయన ఆడిటోరియం లో కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరికి గ్రీవెన్స్ లో పిర్యాదు చేయడం జరిగిందని రాయలసీమ ఉద్యమ యువ నాయకుడు,కర్నూల్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్ తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉలిందకొండ గ్రామంలో ప్రభుత్వ భూములను రెవెన్యూ శాఖ వారు భూకబ్జాదారులు కుమ్మక్కై ప్రభుత్వ భూములను భూ కబ్జాలు పాల్పడుతున్నారని తెలియజేశారు.అదే విధంగా ఉలిందకొండలో భూముల ధారాదత్తం చేసి మరియు బినామీ పేర్లతో ఆన్లైన్ మాయాజాలం చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలియచేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు.

**పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి**
**ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి**
**నవీన్ యాదవ్ గెలిస్తే..అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు**
**జూబ్లీహిల్స్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**

# ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

హైదరాబాద్:జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది.

## రక్షణ, అంతరిక్ష,రంగాల్లో మహిళల దూకుడు

### అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: దేశంలో రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతోపాటు అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు. దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో స్పీడ్ పెంచిన బిఆర్ఎస్

## రోడ్‌షోలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హస్తం పార్టీ డిపాజిట్ కోల్పోతేనే 6 గ్యారంటీల అమలు**
**భారత రాష్ట్ర సమితి భయంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి**
**జూబ్లీహిల్స్‌లో ప్రజలు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్‌కు బుద్ధి రావాలి**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేడెక్కుతున్న వేళ, ప్రచార రంగంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఘాటుగా స్పందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని ఆరోపించారు.**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరఫున ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రచారం నిర్వహించారు. షేక్‌పేట డివిజన్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన కేసీఆర్, భారత రాష్ట్ర సమితి పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఓ కుటుంబం అని గోపీనాథ్ చెప్పేవారని.. మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలకు భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేడెక్కుతున్న వేళ, ప్రచార రంగంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఘాటుగా స్పందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులు, పోలీసులు, గుండాయిజాన్నే నమ్ముకున్నారని, కానీ ప్రజలు ఈ రౌడీయిజాలను, బెదిరింపులను ఎప్పుడూ లెక్కపెట్టరు అని వ్యాఖ్యానించారు. తండ్రి లాగానే కుమారుడూ భయపెడతానంటూ మాట్లాడుతున్నారని, కానీ ఇప్పుడు ప్రజలు ఎవరి భయానికీ లొంగరని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి రౌడీలు, గుండాల అంతు ప్రజలు ఎప్పుడో చూశారని, మనం డెమోక్రసీలో ఉన్నామన్న విషయం వీళ్లు మర్చిపోయారన్నారు. కానీ ప్రజల్లో ఒక్కసారి తిరుగుబాటు వచ్చిందంటే ఆ ఉప్పెన ముందు ఎవరూ తట్టుకోలేరు అని హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థి సహజత్వం అదే? చాయ్ కొట్టు, కిల్లీ కొట్టోళ్లను భయపెట్టే వాళ్లని నాయకులంటారా? ప్రజలు ఇప్పుడు ఆలోచిస్తున్నారు అటువంటి నాయకులు నిజంగా అవసరమా అని, ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

## హైదరాబాద్‌లో రద్దయిన పెద్ద నోట్లు పట్టివేత




హైదరాబాద్: నగరంలో రద్దయిన పెద్ద నోట్లు భారీ మొత్తంలో పట్టుబడ్డాయి. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3 బ్యాగుల్లో తనిఖీలు చేయగా.. రూ. 2 కోట్లు విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## కీలక దశకు నిర్మాణ పనులు



హైదరాబాద్: ఓల్డ్ సిటీ మెట్రో రైలు కారిడార్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. ప్రాజెక్ట్‌కు అత్యంత కీలకమైన 'రైట్ ఆఫ్ వే' పనులు కీలక దశకు చేరుకున్నాయని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కింద మెట్రో మార్గం కోసం రహదారిని 100 అడుగులకు విస్తరించేందుకు అవసరమైన ఆస్తుల కూల్చివేతలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. మెట్రో స్తంభాలు, స్టేషన్ల నిర్మాణానికి సన్నాహక పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా, డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ ద్వారా సర్వేలు నిర్వహిస్తు న్నారు. దీనికి డ్రోన్ సర్వేల డేటాను కూడా అనుసంధానం చేస్తున్నారు. 7.5 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గాన్ని చిన్న చిన్న భాగాలుగా విభజించి, నిర్దేశిత ప్రదేశాలను గుర్తించడానికి హై ప్రెసిషన్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్స్ రిసీవర్లను ఉపయోగిస్తున్నారు. పాతబస్తీ మార్గం చాలా పురాతనమైనది కావడంతో రహదారి కింద తాగునీటి, మురుగునీరు, వరదనీరు పైపులతో పాటు విద్యుత్, టెలికాం లైన్లు ఉన్నాయి. వీటిని గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సర్వే ద్వారా గుర్తిస్తున్నారు. మెట్రో స్తంభాలు వేసే ప్రదేశాల్లో ఈ యుటిలిటీలను మరోచోటుకు మార్చడం అత్యంత ముఖ్యమైన పని అని ఎన్వీఎస్ రెడ్డి వివరించారు. మెట్రో అలైన్‌మెంట్‌లో ఉన్న పురాతన, సున్నితమైన కట్టడాలకు ఎటువంటి నష్టం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. వాటిని పరిరక్షించడానికి ప్రత్యేక ఇంజనీరింగ్ పరిష్కారాలను రూపొంది స్తున్నారు. భారీ మెట్రో స్తంభాలను నిలబెట్టడానికి భూమి సామర్థ్యాన్ని పరీక్షించడానికి మట్టి పరీక్షలు చేస్తున్నారు. ఈ పనులన్నీ పూర్తయిన తర్వాత మెట్రో మార్గం నిర్మాణం వేగంగా ముందుకు సాగుతుందని అధికారులు తెలియజేశారు. ఈ ప్రాజెక్ట్ పాతబస్తీ ప్రజల రవాణా అవసరాలను తీర్చడమే కాకుండా ఆ ప్రాంత ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని ఆశిస్తున్నారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, జేబీఎస్- ఎంజీబీఎస్, రాయదుర్గం- నాగోల్ కారిడార్‌లో మెట్రో పరుగులు పెడుతుండగా.. ఎంజీబీఎస్ మెట్రోకు కొనసాగింపుగా.. చంద్రాయణ గుట్ట వరకు పాతబస్తీ మెట్రోను పొడిగిస్తున్నారు.



## టీ-ఫైబర్ కనెక్షన్‌తో సేవలన్నీ నట్టింట్లోకే..!

ఇంటర్నెట్, టీవీ, ఓటీటీ సేవలను అతి తక్కువ ధరకే అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం టీ-ఫైబర్ ప్రాజెక్టును సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టును దసరా తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించను న్నారు. రూ. 3,500 కోట్ల వ్యయంతో ఈ నెట్‌వర్క్ మొదటి దశలో గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులోకి రానుంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 12,751 గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు 42 వేల కిలోమీటర్ల మేర భూగర్భంలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ వేశారు. సాధారణంగా పట్టణాల్లో ప్రారంభమయ్యే ఇలాంటి ప్రాజెక్టులను గ్రామీణ ప్రాంతాల నుంచే మొదలుపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం, రంగారెడ్డి, నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో ఈ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. ప్రారంభం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేలకు పైగా గ్రామాల్లో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మార్కెట్‌లో ఉన్న పెద్ద కంపెనీల ప్రాథమిక ప్లాన్‌ల ధరకే టీ-ఫైబర్ పూర్తిస్థాయి ప్లాన్‌లను అందిస్తుంది. టీ-ఫైబర్ కనెక్షన్ తీసుకున్న వారికి ఒక సెట్‌టాప్ బాక్స్ ఇస్తారు. ఈ బాక్స్ ద్వారా పాత సీఆర్టీ టీవీలు కూడా స్మార్ట్ టీవీలుగా మారి, వైఫై, టీవీ చానల్స్, ఓటీటీ సేవలను అందిస్తాయి. వెబ్‌కెమెరా అనుసంధానించుకుంటే వీడియో కాల్స్ కూడా చేసుకోవచ్చు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యవంతంగా ఉంటుంది. కరెంటు, గ్యాస్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించుకునే అవకాశం ఉంది. డాష్‌బోర్డ్ ద్వారా ముఖ్యమంత్రి నేరుగా లబ్ధిదారులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడవచ్చు. టీవీ రిమోట్‌ను ఫోన్‌గా వాడుకునేలా కొత్త టెక్నాలజీని తీసుకువస్తు న్నారు.

దీనికి టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా అనుమతి కోసం చర్చలు జరుగుతున్నాయి. ఒక రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో ఒక టీవీ, ఒక స్మార్ట్‌ఫోన్, ఒక ట్యాబ్, ఒక ల్యాప్ టాప్‌లో లాగిన్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రైవేట్-పార్ట్‌నర్‌షిప్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సెట్‌టాప్ బాక్స్‌ల మరమ్మతులు, కస్టమర్ కేర్ సేవలను ఈ పద్ధతిలో అందిస్తారు. గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, సుమారు 35 వేల మందికి ఉపాధి కల్పించాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నారు. అంతేకాకుండా, లోకల్ కేబుల్ ఆపరేటర్లకు కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కల్పించను న్నారు. మహబూబ్‌నగర్, జనగామ, హనుమకొండ, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, పెద్దపల్లి, జగిత్యాల, వికారాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, గద్వాల, నారాయణపేట, వనపర్తి, వరంగల్ రూరల్ జిల్లాల్లో టీ-ఫైబర్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

**స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట**

**ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు**

**9మంది మృతి..పలువురికి గాయాలు**

**క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స**

**ఘటనపై తీవర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**

**కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు**



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించానని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

# తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా?

చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్ధం చేసి చిత్తశుద్ధిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

# దారిద్య్రరహిత రాష్ట్రంగా కేరళ

**అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన**

**వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం**

**కేరళ అవరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన**

**అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్**



తిరువనంతపురం: దారిద్య్ర రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు. 4,394 కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షాలు పినరయి విజయన్ ప్రకటనను తప్పుబట్టాయి. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించాయి. ప్రతిపక్ష నేత సతీశన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన భారీ మోసం అని విమర్శించారు. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. నవంబర్ 1న కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఓ చారిత్రాత్మక ప్రకటన చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 నిబంధన కింద కేరళను తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా విజయన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'ఒక శతాబ్దం క్రితం జరిగిన జాతీయోద్యమం నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన నుండే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో.. దానిని సాధించడానికి దీర్ఘమైన, తీవ్రమైన పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే ఐక్య కేరళ ఏర్పడింది. మలయాళీల కల సాకారమైంది. ఐక్య కేరళ ఆవిర్భవించి నేటికి 69 సంవత్సరాలు. కానీ ఈ సంవత్సరం కేరళ అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు, ఒక నవ యుగానికి ప్రారంభంలాంటిది. కేరళను భారతదేశంలోనే మొట్టమొదటి తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా మార్చడంలో మనం విజయం సాధించాము. ఈరోజు జరుపుకునే అవతరణోత్సవం ఓ చారిత్రాత్మకం. చరిత్రలో ఒక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. శాసనసభ అనేక చారిత్రాత్మక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్ష్యంగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే సమయంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశ మైంది. 2021లో కొత్త మంత్రిత్వశాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో తీవ్ర పేదరికన నిర్మూలన ఒకటి. శాసనసభ ఎన్నికల సమయంలో.. ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది కూడా. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో కేవలం రెండు నెలల్లో తీవ్ర పేదరికంలో నివశిస్తున్న కుటుంబాలను గుర్తించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుటుంబశ్రీ కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు సహా ఇతరులు కూడా భాగస్వాములయ్యారు. ఈ పక్రియలో ప్రజాభాగస్వామ్యం కనిపించింది. మొదటగా వడక్కంచెరి మునిసిపాలిటి, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచయతీలలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించాం. సమాజంలో అన్ని వర్గాల నుండి తీసుకున్న సమిష్టి అభిప్రాయాలు, సూచనల ద్వారా లబ్దిదారుల కుటుంబాలను గుర్తించి చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించాం అని విజయన్ అసెంబ్లీలో అన్నారు. అయితే తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళను సిఎం ప్రకటించడంపై ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఇది మోసం అని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై సిఎం విజయన్ స్పందించారు. ప్రతిపక్షనేత వ్యాఖ్యలు అప్రస్తుతమని విజయన్ తోసిపుచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు

భయపడుతున్నాయో అర్థంకావడం లేదని అన్నారు. ఇది ఒక చారిత్రాత్మకమైన ప్రకటన.

ప్రపంచానికి తెలియజేయడానికి అసెంబ్లీలో ప్రకటించాం. ప్రతిపక్షనేత వి.డి సతీశన్ దానిని మోసం అనే అంటారు. ఎందుకంటే అది అతనికి

అలవాటు అని సిఎం అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వం తాను నెరవేర్చగల వాగ్దానాలను మాత్రమే చేస్తుంది. చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తుంది. ఇప్పుడు ఇప్పటికే సాధించిన వాటిని నిలబెట్టుకోవడానికి చర్యలు తీసుకుంటాము అని విజయన్ పేర్కొన్నారు. ఊాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు.. చారిత్రాత్మక ప్రకటన చేసిన రోజున.. నేడు ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించడాన్ని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ఎం.బి రాజేష్ విమర్శించారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. చరిత్ర ప్రతిపక్షాన్ని దోషులుగా ప్రకటిస్తుంది అని అన్నారు

# ఆపరేషన్ సిందూర్ 2.0 కు సిద్ధంగా ఉన్నాం

## పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది

భోపాల్: అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు.సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టెనెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు.భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీఫ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

# కార్తీక ఏకాదశితో ఆలయాల్లో రద్దీ



యాదగిరిగుట్ట: కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహా విష్ణువు ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణ్యా మారుమోగాయి. యాదగిరిగుట్టతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. దీనిని చిలుకు ఏకాదశి కూడా అంటారు. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అన్న వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. యాదాద్రితో పాటు రత్నగిరి, నగరంలోని టిటిడి వెంకటేశ్వరాలయాలు, పాతబస్‌ఈ రంగనాథ ఆలయంలో రద్దీ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, చిన్నదూగం కూడలిలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు కోటబొమ్మాళి, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మండల ప్రాంతాల్లోనూ విష్ణు, శివ ఆలయాల్లో ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో సుమారు కిలోమీటర్ పొడవునా బారులు తీరారు. కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.

# తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

## క్షతగాత్రుకలు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



అమరావతి: శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను.. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.








# బహుముఖ ప్రజ్ఞాశాలి

# పోతుగుంట రమేష్ నాయుడు

## చైర్మన్, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

**స్వగతం**

**పూర్తిపేరు : పోతుగుంట రమేష్ నాయుడు**

**తల్లిదండ్రులు : కి.శే.లక్ష్మమ్మ, రామచంద్ర నాయుడు**

**పుట్టిన తేది : 20-06-1976**

**పుట్టిన స్థలం : ఉమ్మడి కడప జిల్లాలోని రాజంపేట**

**ఉన్నత స్థాయి కుటుంబంలో జన్మించారు. వినయ విధేయతలు, సంస్కారం కలిగిన ఇంట పుట్టి తమ కుటుంబ పెద్దల ద్వారా నైతక విలువలు అభ్యుదయ భావాలు పుణికి పుచ్చుకున్నారు.**

తల్లిదండ్రుల మాటపై అచంచల విశ్వాసం. చిన్ననాటి నుండే చదువులో చురుకుదనం విద్యాభ్యాస సమయంలో సంఘ్ భావాలు తెల్సుకున్న వ్యక్తి. అనాధలు, పేదలకు సేవ చేయాలన్న తమ పెద్దల ఆశయ సాధనకు తాను కూడా సంసిద్ధుడు. పేదలకు దానధర్మాలు చేయడం అనాధలను ఆదుకోవడం పేద విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో విద్యాబోధన చేయించే ఉన్నత ఆశయాలు కలిగి ఉన్న కుటుంబంలో జన్మించారు మన శ్రీశైల దేవస్థాన చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు. వారి దారిలోనే తాను నడవాలన్న ధృడ సంకల్పంతో ఎలిమెంటరి స్కూల్ స్థాయినుండి తన సహచర విద్యార్థులకు ఎంతో సహాయ సహకారాలు అందించే ధీరుడే మన రమేష్ నాయుడు. పువ్వు పుట్టగానే పరిమళం తెలియును అన్నట్లుగా తమ పిల్లవాడు చిన్ననాటి నుండి అనాధ, పేదవారిపై చూపించే ప్రేమానురాగాలు ఆ తల్లితండ్రులను ఎంతో మురిపించేవి. వీటికి తోడు మన పెద్దలనాటి నుండి సంఘ్, అర్.యస్.యస్ భావాలు ఆ కుటుంబంలో కలిగి ఉండటం వల్ల ఈయనకు కూడా అవి వంటబట్టాయి చిన్ననాటి నుండే సంఘ్ ఆశయాలు ఎలా ఉంటాయో తెలుసుకోవడం మొదలు పెట్టారు. ఆర్.యస్.యస్. సంఘ్, బి.జె.పి. భావాలు కలిగి ఉన్న వ్యక్తి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థాన చైర్మన్‌గా రావడం మన అదృష్టంగా చెప్పుకోవచ్చు. నిగర్వి, సామాజిక సేవా గుణం కలిగి ఉన్న శ్రీశ్రీశైల దేవస్థాన చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు జీవిత ప్రస్థానం.

**బాధ :** ఎంతో ఆర్థికంగా ఉన్న కుటుంబంలో పుట్టడం వల్ల ఆర్థిక సమస్యలు కాని బాధలు నాకు రాలేదు.

**కుటుంబ నేపధ్యం :** తండ్రి పేరు రామచంద్రయ్య నాయుడు, తల్లి లక్ష్మమ్మ గారు వీరు సనాతన ధర్మంపై అచంచల విశ్వాసం కలిగినవారు. వీరు భూస్వాములు, వ్యాపార వేత్తలు, వీరికి 7గురు సంతానం అందరు మగపిల్లలే రమేష్ నాయుడు 6వ వాడు.



**రుచి, అభిరుచి :** అమ్మచేతి వంటకు ఏ స్టార్ హోటల్ సాటిరాదు. సౌత్ ఇండియా వంటకాలు ఇష్టం.

**ప్రజాసేవలో :** అనాధ, పేదలు, అణగారిన వర్గాల సేవలో సదా సంసిద్ధం. విద్యార్థి దశ నుండే మొదలు.

**తల్లితండ్రుల ఆశయం :** పేద, అనాద, అణగారిన వర్గాలకు సేవ చేయడం.

**హాబి :** పుస్తకాలు చదవడం, న్యూస్ పేపర్స్‌కు ఆర్టికల్స్ వ్రాయడం.

**అనందం పొందాలంటే :** అహంకారం, అసూయ, ఈర్ష్య ద్వేషాలు మన చెంతకు రాకుండ చూసుకోవడం, ఇతరులను సంతోషంగా ఉంచడంలోనే ఎంతో ఆనందం కలుగుతుందన్నారు.

**నచ్చిన ఆహారం :** ఆవకాయ, ముద్ద పప్పు అన్నం.

**స్ఫూర్తి, ఆదర్శం :** తమ తల్లితండ్రులు లక్ష్మమ్మ, రామచంద్రనాయుడు

**విద్యాభ్యాసం :** ఎలిమెంటరి నుంటి ఇంటర్ వరకు రాజంపేటలో పి.జి. డిగ్రీలు ఎస్.వి, యూనివర్శిటి తిరుపతిలో

**నచ్చిన రాజకీయ నేతలు :** వాజ్‌పేయి, అద్వాని, మోడిజీ, ఎన్టిఆర్.

**నచ్చిన నవల :** పిరదౌషి - గుఱ్ఱం జాషువా వ్రాసినది.

**నచ్చిన సినిమా నటులు :** అన్ని సినిమాలు చూస్తాను. ఇప్పుడు చూసే ఓపిక, తీరిక లేదు

**రాజకీయ ప్రేరణ :** మా కుటుంబ పెద్దలే

**సేవాగుణ ప్రేరణ ఎవరు :** స్వయంగా మాతృమూర్తి లక్ష్మమ్మ గారు. ఎందరు ఇంటికి వచ్చిన అలుపు ఎరగక అందరికి భోజనాలు ఏర్పాటు చేసే వ్యకి కాదు శక్తి.

**జీవితంలో బాధతో కలిచి వేసిన సంఘటన :** అమ్మ నాన్నల మరణం.

**జీవితంలో ఆనంద పడ్డ సంఘటన :** శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవస్థానం,
**శ్రీశైలం పాలకమండలి చైర్మన్‌గా ఎంపిక కావడం.**

**నచ్చిన ఆధ్యాత్మిక వేత్త :** స్వామి వివేకానంద.

**రాజకీయాలు ప్రారంభం :** 1992 సంఘ్ కార్యకర్తగా మొదలై అటు ఆర్.యస్.యస్. లోను ఉండి బి.జె.పి.లోకి ఎదగడం



తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు తమ ఆరాధ్య దైవమైన వెంకన్న స్వామికి హుండిలో కానుకలు వేస్తారు కాని శ్రీశైలంలో మల్లికార్జున భ్రమరాంబిక దేవతలను ఆరాధించే భక్తులు స్వామి వారికి తమ ప్రేమ, భక్తి భావాలు సమర్పిస్తారు. తిరుమలకు, శ్రీశైలంకు ఉన్న తేడా ఇంతే. మొన్న జరిగిన ధర్మకర్త మండలి సమావేశంలో పలు తీర్మానాలు చేసామని అందులో ప్రధానంగా 500 రూపాయలతో స్వామిని దర్శించే భక్తులకు ఒక టికెట్‌కు స్వామివారి ప్రసాదం అందించాలని, అలాగే సామాన్య భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు తమ విధులలో అలసత్వం వహిస్తే సహించే ప్రసక్తి లేదని వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. అటు అధికారులు, ఇటు పాలకమండలి క్షేత్ర ప్రగతికి నిరంతరం శ్రమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అలాగే నిజాయితితో అధికారులు ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భక్తులపై ప్రేమ, అనురాగాలు అధికారులు చూపించాలని అది వారి బాధ్యతగా ఆయన గుర్తు చేసారు. శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో మనం ఇక్కడ బాధ్యతలతో ఉన్నామన్న విషయాన్ని అధికారులంతా గ్రహించి స్వామి, అమ్మ వారికి ఎలాంటి సేవాలోపం జరుగకుండా నిరంతరంగా పూజలు జరిగేలా ఉండాలన్నదే పాలక మండలి అభిమతం అన్నారు.

ప్రధానంగా కూటమిలో భాగంగా బి.జె.పి.కి శ్రీశైల దేవస్థాన పాలక మండలి దక్కిందని నన్ను చైర్మెన్‌గా నియమించిన మా పార్టీ పెద్దలకు, రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ప్రధాని మోడిజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి నమస్సుమాంజలులు తెలిపారు. కార్యకర్తలు కష్టపడితే బి.జె.పి. పార్టీ వారిని ఎంతవరకైనా తీసుకొని పోతుందన్న దానికి మన ప్రియతమ నేతలు ప్రధాని నరేంద్ర మోడిగారు, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ గారు లాంటి నేతలు ఎందరో ఉన్నారు. కాబట్టి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పార్టీ ప్రగతికి నిరంతరం శ్రమిస్తే వారికి పదవులు వాటంతటకు అవే వస్తాయన్నారు. శ్రీకాళహస్తికి జనసేన వారు, శ్రీ కనకదుర్గా దేవస్థానం తెలుగుదేశం పార్టీకి, శ్రీశైలం బి.జే.పి. పార్టీకి పాలకమండలి చైర్మెన్‌గా కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రధాని రాక నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. తీరిక లేనప్పటికి జ్యోతిర్లింగ శక్తి పీఠమైన శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని నరేంద్ర మోడిజి సందర్శించి స్వామి అమ్మ వారి ఆశీస్సులు పొందడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఒక పాలక మండలి చైర్మెన్ హోదాలో ప్రధానితో కలవడం నా అదృష్టంగా చెప్పుకోవచ్చు. ఆయన భద్రత పరంగా పలు కట్టుదిట్టాలు ఉన్నప్పటికి ఆయనను కలువగలిగాను అంటే అది శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున కృపాకటాక్షాలే కారణమన్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన మాసంలో గర్భగుడిలో జరిగే సేవాకార్యక్రమాలు వేరే ప్రదేశాలలో జరిపించి సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలన్నదే మా దర్మకర్తమండలి లక్ష్యంగా చెప్పారు. 2050 వ సంవత్సరానికి తగ్గట్టుగా శ్రీశైల దేవస్థాన ప్రగతి ప్రణాళికలు సిద్ధం చేయాలని పాలక మండలి సిబ్బందికి ఆదేశాలు జారిచేసిందన్నారు. క్షేత్ర పవిత్రతకు భంగం కలుగకుండా భక్తులు స్వామి సేవలో తరించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలు నెరవేర్చడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పని చేయాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఆ స్థానిక శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి కూడా క్షేత్ర ప్రగతికి ఎంతో తపనతో ఉన్నారని పాలక మండలి, శాసన సభ్యులు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ధర్మదాయ దేవదాయ శాఖ అధికారులు కలిసి కట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు. బహుముఖ ప్రజ్ఞాశాలి ఈ దేవస్థానానికి చైర్మెన్ గా రావడం భక్తుల అదృష్టంగా చెప్పుకోవచ్చు.










Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,